## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గాలివీడు, ఆగస్టు 22(ప్రభాతవార్త):



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర యువజన, రవాణా, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేరొ ్కన్నారు. గురువారం మండలంలోని నూలివీడు పంచాయతీలోని వడ్లపల్లికి చెందిన శ్రీనివాసులురెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందడానికి నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఫరీద్‌బాషా, మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు, పొట్లి జగన్నాధరెడ్డి, రైతు సంఘం కార్యదర్శి వెంకటశివారెడ్డి, బ్యాంకు శీను, కృష్ణ ఆంజనేయులు, శేషాచలం, హఫీజుల్లా, అమానుల్లా, గౌస్, షబ్బీర్, యోగాంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 23 ఆగష్టు 2024


## పలు పీఎస్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

జమ్మలమడుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త:



జమ్మలమడుగు సబ్ డివిజన్‌లోని జమ్మలమడుగు అర్బన్, మైలవరం, తలమంచిపట్నం పీఎస్‌లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అర్బన్ పీఎస్‌కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకొని పరిశీలించి పరిష్కరించాలని సీఐని ఆదేశించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. జమ్మలమడుగు పరిధిలోని గండికోటను సందర్శించేందుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే సెలవు రోజుల్లో పోలీసు గస్తీని పెంచాలని జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్పను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. నతూనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహితపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఆయన జమ్మలమడుగు రూరల్ సీఐ గోపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయం

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 22,ప్రభాతవార్త:



అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణ, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లెలోని అనంతపురం గొల్లపల్లె శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ రోడ్ల, త్రాగునీరు, ఉపాధి హామీ పథకం వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఈ సమస్యలని త్వరితగతనే పరిస్కరిస్తామని త్రాగునీరు పరిష్కారం కోసం మంచినీటి పథకం బోర్లు వేశామని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తామన్నారు. ప్రతి పేదవాడి ఉపాధి హామీ పథకం పనులు కల్పిస్తామని, ఇచ్చిన హామీలలో వృద్దులను 4 వేలు పెన్షన్ అందించామని ప్రతి పథకం ప్రజలకు అందేటట్లు చూస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తొందర్లో ఏర్పాటు చేస్తాం, ఇళ్లు లేని ప్రతి నిరుపేదలకు పార్టీల అధితంగా ఇంటి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు. అనంతరం ప్రజలు తమ సయ్యలు గురించి వినతులు అందజేశారు. టిడిపి రాష్ట్ర కార్యన్విహన కార్యదర్శి సుగవాసి ప్రసాదుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్రాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మానవతా అధ్యక్షులు డాక్టర్ షఫీనాయక్, హరిపుల్లా, చెల్లు శ్రీనివాసులు, శివ రామంజనేయులు, కాంట్రాక్ట్ వెంకటరామ రాజు, పాపయ్య తెలుగు యువత అమండల అధ్యక్షుడు పక్కీరయ్య, వేమయ్య రామచంద్ర, చలపతి గంగయ్య కావళి ఆంజనేయ ములు, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుపై దాడి సంఘటనలో కేసు నమోదు

- డీఎస్పీ మురళీనాయక్

పులివెందుల, ఆగస్టు 22, ప్రభాతవార్త ః



పులివెందుల పట్టణంలో ఈనెల 19న హోంగార్డుపై దాడి చేసిన సంఘటనలో రౌడీషీటరు కె.సాయి, అతని మిత్రులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు పులివెందుల డీఎస్పీ మురళినాయక్ తెలిపారు. పులివెందులలోని డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు హోంగార్డులచే ప్రతిరోజు పట్టణ శివార్లలో పహారా చేయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా హోంగార్డులు శివమల్లేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలు ఈనెల 19వ తేదీ రాత్రి పట్టణంలోని కదిరిరోడ్డులో పహారా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో బహిరంగ ప్రదేశంలో కె.సాయి, అతని మిత్రులు మద్యం సేవిస్తుండగా ఇలా చేయడం తప్పు అని చెప్పిన హోంగార్డులపై సాయి, అతని మిత్రులు చేయి చేసుకున్నారన్నారు. ఈ సంఘటనలపై బుధవారం సాయి, అతని మిత్రులపై 351 (2), (3) క్లాజుల ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి 40ఏ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 19వ తేదీ జరిగిన సంఘటపై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించిన ఎస్సై నారాయణపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా షోకాజ్‌నోటీసు ఇచ్చామని, అలాగే కేసు విచారణలో నిర్లక్ష్యం వహించిన రైటరు గోవిందును పనిష్‌మెంట్ కింద సింహాద్రిపురం స్టేషన్‌కు అనుసంధానం చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### విద్యుదాఘాతంతో మృతి చెందిన

## బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:

కడప నగరంలోని బెల్లంమండి వీధిలో జరిగిన విద్యుత్తు దుర్గటనలో చనిపోయిన బాలుడి, గాయపడిన బాలుని కుటుంబానికి బళ్లారి రోడ్డులోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాలు వద్ద వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఎక్స్‌గ్రేసియా చెక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి ఏర్పాట్లు పరిశీలించిన శ్రీనివాసరాజు



రాజంపేట అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా పులపత్తూరులో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు పరిశీలించారు. ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, రాజంపేట మండలం నేడు 23న పులపత్తూరు గ్రామానికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు, పంచాయతీ రాజ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు, రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రామ సభలలో భాగంగా వస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ పర్యటన విజయవంతం చేయాలని వరద బాధిత గ్రామాల ప్రజలను కోరారు. ఈ సంధర్భంగా ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా రాజంపేట డీఎస్పీ ఎన్.రాంబాబు, రాయచోటి డీఎస్పీ, వివిధ శాఖల అధికారులతో చర్చించి రూట్ మ్యాప్, గ్రామస్థులను చర్చించే వేదికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర నేర ముఠా ఆరుగురు అరెస్టు

19గ్రాములు బంగారు- మూడు ద్విచక్రవాహనాలు

-5 సెల్‌ఫోన్లు , ఆరు కత్తులు స్వాధీనం

నేర ముఠా అరెస్టుపై పీలేరులో కలకలం..!



పీలేరు, ఆగస్టు 22 ప్రభాతవార్తః

జల్సాలను అలవాటు పడి పట్టణ శివారులో ఒంటరి ఇళ్లను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు అంతరాష్ట్ర అనుమానితులను పీలేరు పోలీసులు అరెస్టు చేశారు. పీలేరు-కలికిరి రోడ్డు మార్గంలో గత నెల 23వ తేదీ రాత్రి జహెరాబీ ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో ఆమెపై దాడిచేసి ఆమె వద్ద నుంచి బంగారు నగలు దోచుకెళ్లారని పీలేరు సీఐ యుగంధర్ తెలిపారు. అదేరోజు రాత్రి పీలేరు నుంచి కలకడ వెళ్లే మార్గంలో ఒంటిల్లు వద్ద గిరినాయుడు కుటుంబ సభ్యుల్ని బెదిరించి దోచుకోవడానికి ప్రయత్నించి తోపులాటలో పిస్టల్ వదిలి పారిపోయినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.లక్ష విలువచేసే బంగారు ఆభరణాలు, మూడు ద్విచక్రవామనాలు, ఆరు పదునైన కత్తులు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండుకు పంపినట్లు తెలిపారు. రహిమాన్(20), మహమ్మద్‌హుస్సేన్(25), సలీం(23), మస్తాన్(27), రఫీ(26), హుస్సేన్(28) వీరందరూ అనంతపురం జిల్లా గుంతకల్‌కు చెందిన వారని వీరు కర్నాటక రాష్ట్రంలో పలు కేసుల్లో ముద్దాయిలుగా గుర్తించినట్లు తెలిపారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించండి

ఏరియా ఆసుపత్రి వైద్యులతో జగన్ రాజు భేటి



రాజంపేట అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

పేదలకు నిరంతరం మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసి పంపించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు డాక్టర్లకు సూచించారు. గురువారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పివియన్ రాజు, డాక్టర్లతో సమావేశమై పలు సూచనలు, సలహాలు వారికి అందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేదవాడు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలంటే జీవిత కాలం సరిపోదని, అలాంటి వారికి ప్రభుత్వ ఆసుపత్రి వరం లాంటిదని, కావున ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త రామారావు నాయుడుని పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులు అడిడి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్, డాక్టర్లు మాధవరెడ్డి, అనిల్‌కుమార్, కల్లు గీతా కార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంటక నరసయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మిట్టమీద పల్లె నాగేశ్వర నాయుడు, శేశారెడినడ, విజయకుమార్, నాగేంద్ర, తులసీ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న తలనీలాల వేలం

పెండ్లిమర్రి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామంలో వెలసిన శ్రీకొండ గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన భక్తాదుల ద్వారా వచ్చే తలనీలాలు వసూలు చేసుకొని అమ్ముకునే హక్కుకు గాను ఈ నెల 28న ఉదయం 10.30 గంటలకు వేంపల్లెలో శ్రీశషభాచలేశ్వర స్వామి కల్యాణమండపంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మారుతీప్రసాద్ యాదవ్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు తలనీలాల సేకరణకు డిపాజిట్టు రూ.30వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

### రాజంపేటలో త్వరలో

## ఇసుక రవాణాకు అనుమతి

రాజంపేట అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

రాజంపేట ప్రాంతంలో పది రోజుల్లో ఇసుక క్వారీకి అనుమతి ఇస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు టోల్ ఫ్రీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ రాక సంధర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాజంపేటకు కలెక్టర్ వచ్చారు. ఈ సంధర్భంగా స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట మండలం బుడుగుంటపల్లి గ్రామంలో త్వరలో ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేసినట్లుగా సమావేశంలో పేర్కొన్నారు. ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలు చేస్తోందని ప్రజలందరికి ఉచిత ఇసుకను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ నేపధ్యంలో రాజంపేట మండలంలోని బుడుగుంటపల్లి గ్రామంలో ఉచిత ఇసుక త్వరలో లభ్యం కానుందని తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేసేందుకు 08561-293006 టోల్ ఫ్రి నెంబర్‌ను ఏర్పాటుచేశామని ఈ సంధర్భంగా తెలిపారు.



### కస్తూరిబా పాఠశాలకు

## రోడ్డు సమస్యను పరిష్కరించాలి వినతి

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 22,ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లెలో కస్తూరిభాగాంధీ విద్యాలయానికి దారి లేక చాల ఇబ్బందులు పడుతున్నామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నాగాలక్ష్మా మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డికుఇ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా స్పందించిన మంత్రి వెంటనే రోడ్డు ఏర్పాటు చేసి పాఠశాలలోని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు సిసి రోడ్డు,్కరపహరి, మినరల్వాటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అలాగే అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు మినరల్ వాటర్ ప్రహరి ఏర్పాటు చేస్తామని తెలిపారు.







## వైసీపీ అరాచకాలు భరించలేకనే రాష్ట్ర ప్రజలు టీడీపీకి స్వాగతం పలికారు

- నేడు 1వ తేదీనే ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు

- పద్ధతుల గురించి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడడం మూర్ఖత్వం

- మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్రష కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా

రాయచోటి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలు భరించలేక రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి స్వాగతం పలికారని జగన్‌రెడ్డి వేధింపులు భరించలేక ఉద్యోగులు అంతా కలిసి మూకుమ్మడిగా చంద్రబాబు ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్‌బాషా అన్నారు. గురువారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శాడిస్ట్‌లా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచకాలు భరించలేక ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూసిన రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి స్వాగతం పలికారని ఉద్యోగులు చంద్రబాబును సీఎంని చేసుకున్నారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో రకాలుగా వేధింపులకు, అవమానాలకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల విషయంలో ప్రతి అంశంలోనూ కక్ష సాధింపు ధోరణితో వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి జగన్‌రెడ్డి తన తాత వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టపైన ప్రజా వేదికను కూల్చివేతతో మొదలు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, కూల్చివేతలు, అక్రమ కేసులు, మద్యం, గంజాయి, మట్టి, ఇసుక, భూకబ్జాలు ఇలా అన్ని రకాలుగా అన్ని వర్గాల ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు ఎప్పుడు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేది నేడు చంద్రబబాబు పాలనలో 1వ తేదీనే ఉద్యోగులు జీతాలు వేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తమ పాలనను తెలుసుకోవాలని తరువాత మాట్లాడాలని హితవు పలికారు. పద్ధతుల గురించి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకు చెప్పే స్థాయి ఆయనకు లేదనే విషయం తెలుసఉకోవాలన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో జాతీయ రహదారితో పాటు రింగ్ రోడ్డు ఇతర ఎన్నో రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా గాలికి వదిలేసిన శ్రీకాంత్‌రెడ్డి చంద్రబాబు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. రాబోయే రోజుల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి అమరావతిరాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు కృషి ఎంతో ఉంటుందనే విషయం మాజజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలుసుకొని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు సంజీవరెడ్డి, బసిరెడ్డి, రాజారెడ్డి, మహబూబ్ అలీఖాన్, బొగ్గుల బాషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వరదల ప్రళయానికి పరిహారం అందేనా?

నందలూరు,ఆగష్టు 22,ప్రభాతవార్త:

నవంబర్ 2019 నా జరిగిన వరద బీభత్సవం కి నేడు రాబోతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్యాయం చేస్తాడా లేక అందరిలాగా చుట్టపు చూపుగా వచ్చి వెళతాడా అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. రాజంపేట మండలం అన్నమయ్య ప్రాజెక్టు తెగి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిన ఎటువంటి పరిహారం అందక రెండు మండలాలు ప్రజలు ఉన్నారు.అనగా రాజంపేట కాక నందలూరు మండలంలో ఉన్న పాటూరు, ఇసుకపల్లి, అరవపల్లి, నందలూరు గ్రామాల్లో వరద ఉద్రుతినఇ చాలా వరకు ప్రజలు నష్టపోయారు, కానీ వారికి ఎటువంటి పరిహారం అందకపోవడం జరిగింది.ఈ మండలం పైన నాయకులు చిన్నచూపు చూశారా ఆటోలో ఎటువంటి సందేహం లేదు.చాలా వరకు వరద నీరు ఇళ్లలోకి చేరి ఇంట్లో ఉన్న వస్తువులు పాడైపోయిన,ఇండ్లు నీటిలో మునిగి శిధిలావస్థకు చేరాయి అయినప్పటికీ వైసీపీ నాయకులు కంటి దులుపు చర్యగా పర్యటనలు చేసి నష్టపోయిన వారికి ఎటువంటి పరిహారాలు అందించకపోవడం దురదృష్టకరం.నేడు ఎన్డీఏ కూటమి లోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్క రాజంపేట మండలాన్ని మాత్రమే పర్యటనలో చూపించి నందలూరు మండలానికి న్యాయం చేయాలని స్థానికంగా ఉన్న నష్టపోయిన ప్రజలు అంటున్నారు.అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి జరిగిన నష్టానికి ఇంత వరకు గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని,నేడు వస్తున్న కూటమి ప్రభుత్వం నుండి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైనే రెండు మండల ప్రజలు ఆశలు పెట్టుకొని ఉన్నారు.

## డిప్యూటీ సీఎం సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కమిషనర్ కృష్ణతేజ

ఓబులవారిపల్లె, ఆగష్టు 22, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకర్గంలోని మైసూరు వారిపల్లె గ్రామంలో శుక్రవారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్న సభా ప్రాంగణాన్ని ఏపీ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ మరియు ఎస్పీ, జిల్లా కలెక్టర్, జేసీ, సబ్ కలెక్టర్, పలువురు మీటింగ్ జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని చిన్న మని, సర్పంచ్ మైసూరువారిపల్లి తదితర టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

రామాపురం, ఆగష్టు 22, ప్రభాతవార్త:

సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో దళితులు అభివృద్ధి చెందేందుకు తమ వంతు కృషి ఉద్యమాలే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ప్రధాన కార్యదర్శిగా పనిచేసి దళితుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని తెలిపారు. అన్నిరంగాల్లో వెనకబడి ఉన్నారని వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని చెప్పారు. తనను రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘానికి వినోద్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు రామాంజి, ఇమ్మానియేలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నం వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్లికట్ల సాగర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల చిన్న ఓబన్న, కడప జిల్లా అధ్యక్షులు కిరణ్, ఆళ్లగడ్డ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిన వైసీపీ ప్రభుత్వం

కడప వైద్యవిభాగం, ఆగష్టు 22, ప్రభాతవార్త:

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసి అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా గత ప్రభుత్వం పాలన చేసిందని నేడు చంనరదబాబు నాయుడు పాలన ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం కేవలం అవినీతి అరాచక పాలనకు నాంది పలికిరిందని అందుకే ప్రజలు తెదేపా పాలనకు స్వాగతం పలికారన్నారు. పెన్షన్లు, సంక్షేమ పథకాల అమలు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి

మదనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏడాది క్రితం తంబళ్ళపల్లె నియోజకవర్గ పర్యటనలో భాగంగా అంగళ్ళుకు విచ్చేసినపుడు టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు డిఐజి కోయాప్రవీన్‌కు విన్నవించారు. గురువారం కర్నూల్‌లోని డిఐజి కార్యాలయంలో ఆయన అనుచరులతో కలసి డిఐజిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనార్థంలో భాగంగా అంగళ్ళుకు ప్రతిపక్ష పార్టీ హోదాలో చంద్రబాబునాయుడు అంగల్లుకు విచ్చేసినపుడు దాడిచేసి తనతోసహా టిడిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అప్పుడు కేసులు పెట్టిన వైసిపి నాయకులకు, అధికారులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిఐజిని విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనరల్ సెక్రటరీ దొరస్వామినాయుడు, రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

## కాల్‌కరో సేవలు వినియోగించుకోండి

మదనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :




కాల్‌కరో కమ్ వెబ్‌సైట్ సేవలను వినియోగించుకోవాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. గురువారం పట్టణంలో కె.జగదీష్ ఏర్పాటు చేసిన కాల్‌కరో కమ్ వెబ్‌సైట్‌ను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఉపయోగకరమైన కాల్‌కరో వెబ్‌సైట్‌ను తయారు చేశారన్నారు. ఈ వెబ్‌సైట్ ద్వారా కార్‌రెంటల్, బైక్ రిపేరి, యూజిడ్స్ కార్లు, జిమ్, హౌస్ అండ్ షాప్ రెంటర్స్, హోటల్స్, జాబ్ వేకెన్సీస్ తదితర సేవలన్నీ ఈ వెబ్‌సైట్ ద్వారా ఉపయోగించుకోవచ్చునన్నారు. వ్యాపారస్తులు, హౌస్ రెంట్లుకు ఇచ్చే ఓనర్లు వెబ్‌సైట్‌ను ఉపయోగించు కోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన అధ్యక్షులు పునిత్, వైసిపి నాయకులు సాయిశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, సోమశేఖర్, చిరంజీవి, శికుమార్, షాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామాల్లో గ్రామసభలు

కురబలకోట, ఆగష్టు 22 ప్రభాతవార్త:

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ హరనారాయణ తెలిపారు. ఈ గ్రామసభలు శుక్రవారం ఉదయం 10గంటలకు స్థానిక సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహిస్తామని ఎంపిడిఓ తెలిపారు. ఈ గ్రామసభల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించబోయే పనుల గురించి గ్రామసభల్లో ప్రజలు తెలపవచ్చునని ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో చేపట్టిన పనుల వివరాల గురించి గ్రామసభల్లో కార్యదర్శులు చదివి వినిపించాలన్నారు. గ్రామసభలకు ప్రజలు పాల్గొని పనులను తెలియజేస్తే వాటిని నమోదు చేస్తారని ఆయన తెలిపారు. గ్రామసభలను విజయవంతం చేయాలని ఆయన గ్రామ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బందిని కోరారు.

## గ్రామ సభలు విజయవంతం చేయండి : ఎంపిడిఓ

నిమ్మనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శుక్రవారం ప్రతి గ్రామ పంచాయితీలో ప్రభుత్వం గ్రామసభ ఏర్పాటు చేసిందని ఎంపిడిఓ రమేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామసభలకు గ్రామస్థులతో పాటు ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శాంతి సమాజ స్థాపనే మానవతా సంస్థ ధ్యేయం

మదనపల్లెక్రైం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



శాంతి సమాజ స్థాపనే మానవతా సంస్థ ధ్యేయమని మానవతా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నాయకులు మాట్లాడుతూ శాంతి, సామరస్యం, ప్రగతి, ఆనందం కలగలపిన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆకాంక్షించారు. ఉచిత శాంతిరథాలు, బాడీ ప్రీజర్‌బాక్స్‌లు, పాఠశాల పిల్లలకు నైతిక విలువలు కలిగిన బోధన, కళాశాల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ఉచిత వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతోందన్నారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఛైర్మెన్ ఆర్.గురుప్రసాద్, డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపనాల్ సి.ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి రమణప్ప, ట్రెజరర్ హరినాథ్‌బాబు, మానవతా సంస్థ సభ్యులు కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

మదనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :



నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు బిజెపి నాయకులు విన్నవించారు. గురువారం బిజెపి కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ఓసూరి కిరణ్‌కుమార్ మంత్రిని కలసి పలు సమస్యలను విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసమస్యలను పరిష్కరించాలని ప్రారంభించిన వారాది కార్యక్రమంలో భాగంగా మంత్రిని కలసి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే జిల్లా పర్యటనలో భాగంగా మదనపల్లెకు విచ్చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటానని తెలియజేశారన్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి

మదనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :



అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మ ప్రమాదంలో మృతి చెందిన వారికి కోటి రుపాయలు పరిహారం ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలను యాజమాన్యం గాలికి వదిలేస్తున్నాయని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మ కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు కమిటీల పేరుతో హాడావుడి చేస్తున్నారని, కంపెనీల భద్రతా ప్రమాణాలు పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నెలరోజుల్లో మూడు ప్రమాదాలుజరిగాయని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## పోలీస్‌వాహనం ఢీ కొని నేతన్న పరిస్థితి విషమం

మదనపల్లెక్రైం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



పోలీస్‌వాహనం ఢీ కొని చేనేత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె మండలంలో గురువారం సాయంత్రం జరిగిన ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాలు ఇలావున్నాయి. కురబలకోట మండలం వనమరెడ్డిగారిపల్లె పంచాయితీ, పెద్దపల్లెకు చెందిన చేనేత కార్మికుడు రాఘవరెడ్డి(60)సొంత పనినిమిత్తం ద్విచక్రవాహనంలో సిటిఎం రైల్వేస్టేషన్ వద్ద ఉన్న పాతూరుకు వెళ్ళాడు. పనిముగించుకొని తిరిగి ఇంటికి వచ్చేందుకు రైల్వేగేటు వద్దకు రాగానే పోలీస్‌కారు వేగంగా వచ్చి చేనేత కార్మికున్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అనందించారు. నేతన్న ఆరోగ్యం మరింత మెరుగుకోసం తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## మహిళపై పిచ్చికుక్క దాడి

మదనపల్లెక్రైం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



మతిస్థిమితం లేని మహిళపై పిచ్చికుక్క దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. గురువారం సాయంత్ర కర్నాటక రాష్ట్రంలోనే చింతామణి తాలూకా రాయల్పాడు ఆర్టీసి బస్టాండులో జరిగింది. మదనపల్లె ఆవుట్‌పోస్టు పోలీసుల కథనం మేరకు. రాయల్పాడు మండలం సోమందేపల్లెకు చెందిన సత్యప్ప భార్య రత్నమ్మ(55) ఆరోగ్యం బాగాలేక మతిస్థిమితం కోల్పోయింది. ఇంటినుండి రాయల్పాడుకు విచ్చేసిన ఆమె ఆసుపత్రి సమీపంలోని బస్టాండు వద్ద బండమీద కూర్చోని ఉండగా పిచ్చికుక్క వచ్చి రత్నమ్మపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు గమనించి కుక్కను తరిమేసి బాధితురాలని చికిత్స కోసం రాయల్పాడు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరించారు. ఆసుపత్రి అవ్యవసర విభాగం డాక్టర్టు మెరుగైన వైద్యం అందించడంతనో ప్రాణాప్రాయం తప్పి కోలుకుంటోంది.

## రోడ్డు ప్రమాదంలో కొత్తకోటవాసికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో బి.కొత్తకోట వాసికి తీవ్ర గాయాలైనట్లు ముదివేడు ఎస్ఐ కథనం మేరకు బి.కొత్తకోట పంచాయితీవీధికి చెందిన జయప్రకాష్‌రెడ్డి(48) సొంతపనిపై బుధవారం రాత్రి బైక్‌లో మదనపల్లెకు వచ్చాడు. పని ముగించుకొని బైక్‌లో తిరిగి కొత్తకోటకు వెలుతుండగా మార్గమద్యంలోని కురబలకోట మండలంలోని సర్కార్‌తోపు వద్ద ఎదురుగా వస్తున్న వాహానానికి సైడ్ ఇవ్వబోయి బైకు అదుపు తప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో స్థానికులు గమనించి 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా, డాక్టర్లు పరిక్షించి మెరుగైన వైద్యంకోసం తిరుపతి రుయాకు రెఫర్‌చేశారు. అయితే కుటుంబీకులు బెంగుళూరుకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


## పశుభీమాను పాడిరైతులు సద్వినియోగం చేసుకోండి

నిమ్మనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో ప్రభుత్వం తరపున పాడి రైతులకు చేపట్టబోయే పశుభీమాను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి సాధు సురేష్ తెలిపారు. మండలంలో ప్రతి రైతు వ్యవసాయంతో పాటు పాడిపశువులపై ఆధారపడి జీవిస్తున్నారని ఇలాంటి వారికి పశువుల ఆకస్మికంగా మృతి చెందితే వారి కుటుంబం వీధుల పాలవుతుందని ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో పశుభీమాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దాదాపు రూ.30వేల మతింపు పాడి ఆవుకు మూడేళ్ళుకు కలిపి రూ.384లు చెల్లిస్తే చాలని, అదే విధంగా రూ.50వేలు విలువ గల పాడి ఆవుకు మూడేళ్ళకు గానూ రూ. 1664లు(రేషన్‌కార్డుకలవారు), రేషన్‌కార్డు లేనివారు రూ.2240నలు చెల్లించాలని ఆయన తెలిపారు. మండలంలో ప్రతి రైతు పశుభీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆటపాటలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

రామసముద్రం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



ఆటపాటలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనపరిచినందుకు సమావేశం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థి నిజాముద్దీన్ ముఖ్యమంత్రి, డిజిపిల చేతుల మీదుగా ప్రశాంసాపత్రాన్ని అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్కూల్ విద్యార్థులకేకాకుండా స్కూల్‌కు మంచి పేరు తెచ్చిన విద్యార్థిని అభినందించారు. ఈ విద్యార్థులను ప్రతి విద్యార్తి ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించి ప్రత్యేకంగా అభినందించారు.

## దిగువ హరిజనవాడలో 104వైద్యసేవలు

రామసముద్రం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



మండలంలోని దిగువ హరిజనవాడలోఇంటివద్దకే వైద్యసేవలు డాక్టర్ లీలా ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వనం పేదనల వైద్యంపై దృష్టిపెట్టాలన్నారు. బాలింతలకు, గర్భిణీలకు ప్రత్యేకంగా పరీక్షించి అవసరమైన వారికి మందలు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులపై భీఫి, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లీలా, సూపర్‌వైజర్ పుణ్యవతి, అరుణ, సెల్వీ, ఆశావర్కర్ హరీక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌సి మహిళలపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

రామసముద్రం, ఆగష్టు 22 ప్రభాతవార్త :



మండలంలోని గుంత ఎంబాడి గ్రామానికి చెందిన ఎస్‌సి మహిళలపై దాడి చేసిన అగ్రకులాల యువకులను వెంటనే అరెస్టు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. గురువారం బిఎస్‌పి కార్యాలయంలో బాధితులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఈనెల 18న గుంత ఎంబాడిలో ఎస్‌సి మహిళలపై దాడి చేయడం హేయమైన చర్యగా పరిగణించారు. వెంటనే దాడిచేసిన వారిని అరెస్టు చేయాలని డిఎస్‌పికి విన్నవించారు. అనంతరం గుంత ఎంబాడి పోలీస్‌స్టేషన్‌ను డిఎస్‌పి కొండయ్య నాయుడు సందర్శించారు. గొడవ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పితో పాటు రూరల్ సిఐ రమేష్, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక డంపును పరిశీలించిన తహాశీల్దార్ ఖాజాబీ

మదనపల్లె, ఆగష్టు 22 ప్రభాతవార్త :

పట్టణంలోని రోజా ప్లాట్స్‌లోని ఇసుక డంపును తహాశీల్దార్ ఖాజీబీ, ఆర్ఐ రెడ్డప్పలు గురువారం సందర్శించారు. ఇసుక తరలింపుకు సంబందించిన బిల్స్‌ను పరిశీలించారు. 15ట్రిప్పుల ఇసుకను ఏడాది క్రితం ఇంటి నిర్మాణంకోసం తన సొంత స్థలంలో స్టాక్ ఉంచుకొన్నట్లు రాటకొండ రమేష్‌నాయుడు మీడియాకు వివరించారు. గురువారం ఉదయం కొందరు వాట్సప్‌గ్రూప్పుల్లో వచ్చినట్లు తెలిపారు. ఇసుక మాఫియాకు మాకు ఎటువంటి సంబంధం లేదని ఇంటి నిర్మాణం కోసం తరలించుకొన్న ఇసుకను మాఫీయాకు సంబంధాలు అంటగట్టడం మంచిది కాదన్నారు. కేవలం 15ట్రిప్పర్ల ఇసుకను మాత్రమే స్టాక్ ఉంచుకోవడం జరిగిందని స్థల వివాదంతో ఇంటి నిర్మాణం ఆలస్యమైందని వివరించారు.

## ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా జీవించండి

దువ్వూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త:



గ్రామాలలో ప్రజలు ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలని మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నారాయణ పల్లె, మదిరేపల్లె గ్రామాలలో పోలీసులచే కవాతు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఇరువర్గాలను పిలిచి ప్రశాంతంగా ఉండాలని పొలం పనులు చూసుకుంటూ పిల్లలను మంచి చదువులు చదివించుకోవాలన్నారు. ఫ్యాక్షన్ వల్ల ఏ గ్రామం బాగుపడలేదన్నారు. అందువల్ల ప్రశాంతంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పేరుతో చెట్లు నాటడం

దువ్వూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీలో తల్లి పేరుతో చెట్లు నాటాలని ఆదేశించడంతో ఆ మేరకు 23గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామి సిబ్బంది చెట్లు నాటించారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ శివప్రసాద్, ఏపీఓ వసంత కుమార్ మాట్లాడుతూ చెట్ల పెంపకం పట్ల ప్రజలకు అవగాహణ కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అందులో భాగంగానే చెట్లు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దవ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు, ఈసీ ప్రియాంక, కార్యదర్శి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

దువ్వూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామానికి చెందిన లంకా వీరయ్య(52) అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్యహత్య చేసుకున్నట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు. వీరయ్య తన పొలంతో పాటు వేరే వ్యక్తులకు చెందిన భూములను కూడ కౌలుకు చేసుకునేవాడని ఇటీవల పంటలు సరిగా రాకపోవడంతో అప్పుల బాధ ఎక్కువైంది. దీంతో తను మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం ఇంటిలో ఉన్న పురుగు మందు సేవించాడు. వెంటనే బంధువులు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు గ్రామ సభలు

దువ్వూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం, సాయంత్రం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివప్రసాద్ తెలిపారు. ఈ గ్రామ సభల్లో రాబోయే అయిదేళ్ల కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనులను చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ప్రతి గ్రామంలో జరిగిన గ్రామ సభకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించామని, వారందరూ కలిసి గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జేసి, సబ్ కలెక్టర్

రాజంపేట అర్బన్, ఆగష్టు 22, ప్రభాతవార్త:



నేడు రాజంపేట మండలం వరద ప్రభావిత గ్రామమైన పులపత్తూరులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సంధర్భంగా ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ వచ్చారు. పులపత్తూరు గ్రామంలో ప్రజలతో కలిసి చర్చించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతూ రమేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డిలు, ప్రజల సమస్యలు వివరించారు.

## తల్లి పేరుతో మొక్క నాటండి

ఖాజీపేట, ఆగష్టు 22, ప్రభాతవార్త:



జాతీయ ఉపాధి హామి సిబ్బంది గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడి ప్రారంభించిన ఏక్ పేడ్ మాతాకే నామ్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీడి జుబేదా మాట్లాడుతూ మొక్కల వలన ప్రాణవాయువు లభిస్తుందని పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. ప్రతి వ్యక్తి తల్లి రుణం తీర్చుకోవాలని భావిస్తారని, అలా భావించే వారంతా తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు. తల్లి మనకు ప్రాణం ఇస్తుందని, దీనిని రక్షిస్తే మనకు నిత్యం ప్రాణ వాయువును మొక్కలు అందిస్తాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎం.వి రమణారెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ చంద్రశేఖర్, జేఈ రాధాకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగష్టు 22, ప్రభాతవార్త:



స్థానిక వసంతపేటలోని పాత రాఘవేంద్ర స్వామి ఆలయంలో గురువారం స్వామి వారి 353వ ఆరాధాన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వామి వారి బృందావనానికి విశేశ అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో, వెండి కవచాలతో అలంకరించారు. అలాగే గోపాల కృష్ణునికి పంచామృతాభిషేకం చేసి విశేష అలంకరణ చేశారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మహిమలపై అధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం రథోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. భక్తులు కాయాకర్పూరాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రతి ఒక్క హీరో అభిమానులు సేవా కార్యక్రమాలు చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగష్టు 22, ప్రభాతవార్త:

ప్రతి ఒక్క హీరో అభిమానులు, వారి అభిమాన నాయకుల పుట్టినరోజు సమయాలలో సేవా కార్యక్రమాలు చేయాలని శ్రీ రవీంద్ర విద్యాసంస్థల అధినేత పల్లేటి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పద్మవిభూషన్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల ముగింపు సంధర్భంగా స్థానిక వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం నందు కేక్ కటింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో తాను రెండుసార్లు పాల్గొన్నానని, ఇటువంటి సేవలు చేస్తున్న మెగా అభిమానులను ప్రత్యేకంగా తన యొక్క స్కూల్లో జరిగే కార్యక్రమంలో వాళ్లను సత్కరించుకుంటామని వివరించారు. అలాగే ప్రతి ఒక్క హీరో అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రవీంద్రా స్కూల్ పాఠశాల హెడ్మాష్టర్ మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర పాఠశాల ఉపాధ్యాయులు పవన్, పుష్పరాణి, మెగా అభిమానులు, రామారావు, ఫరీఫ్ ట్రైర్స్, జేబి, మధు చిరు రాయల్, చంద్రధర్, ఖాదర్‌వల్లి, ఇమాం, బాబురావు, చెన్నా రవి, హైదర్‌వల్లి, ఇమ్రాన్ ఖాన్ రాము తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయండి

**కడప, ఆగస్టు 22, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్లో జెసి అదితిసింగ్‌తో కలిసి జిల్లాలో స్టాక్‌యార్డుల వద్ద ఉన్న ఇసుక పంపిణీపై తహసీల్దార్, ఎంపిడిఓ, డిజిటల్ అసిస్టెంట్స్‌లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. జిల్లాలో మొత్తం 11 స్టాక్ పాయింట్లు ఉండగా అందులో 6 స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక పూర్తిగా అయిపోయిందన్నారు. మిగిలిన 5 స్టాక్ పాయింట్లలో వనిపెంటపల్లి (సింహాద్రిపురం మండలం) ఎర్రబల్లి, కె వెంకటాపురం, పి.అనంతపురం, జ్యోతి, వద్ద 82422 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఇసుకను బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అలాగే బుకింగ్ చేసుకునేందుకు ప్రొఫార్మా డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అందుబాటులో ఉంటుందన్నారు. ప్రొఫార్మాలో వినియోగదారుడు ఆధార్, మొబైల్ నెంబరు, ట్రాన్స్‌పోర్టు వెహికల్ నెంబరు, ఎందుకొరకు వినియోగిస్తున్నారు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఇసుక డిపోల దగ్గర ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఏ రోజు వెళ్లాలి, ఏ టైంకు వెళ్లాలి కూడా వినియోగదారులకు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తెలియజేస్తారన్నారు. అలాగే ప్రతి సచివాలయంలో డిపో రేట్స్, ట్రాన్స్‌పోర్టు చేసే వెహికల్ నెంబరు ఫోన్ నెంబర్లు కూడా డిస్ప్లే చేయాలని తెలిపారు. నేరుగా స్టాక్ యార్డుల వద్ద కూడా ఇసుకను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. అక్కడ లోడింగ్ కోసం రెండు కౌంటర్లు ఉంటాయన్నారు. ఇసుక బుకింగ్ సంబంధించిన పేమెంట్లు మాత్రం ఇసుక డిపోల దగ్గరే చేయాలన్నారు. ఇసుక పూర్తిగా ఉచితమని అయితే ఆపరేషనల్ ఖర్చులు మాత్రమే వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతతో పని చేయండి

**పుల్లంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీవో సభా భవణంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డి(బాబుల్ రెడ్డి) మాట్లాడుతూ మండలంలోని అధికారులందరూ బాధ్యతతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఎన్ఆర్‌జిఎస్ పథకం కింద రోడ్లను గుర్తించి కొంత మండల నిధులతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ పొలాల్లో మట్టిని సేకరించి వాటి సాంద్రత వివరాలను కడప ల్యాబ్‌లో పరిశీలించిన తర్వాత ఏఏ పంటలు వేసుకోవాలో తెలుస్తుంది అన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ మండలంలోని అధికారులు అందరూ ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని సమస్యలు అభివృద్ధి చేయాల్సిన పనులపై తమ దృష్టికి తీసుకువస్తే రైల్వే కోడూరు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సహకారంతో పుల్లంపేట మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక బైపాస్ రోడ్డులో బస్సు షెల్టర్ లేక ప్రయాణీకులు ఎండకు, వానకు తడుస్తూ ఉండాల్సిన పరిస్థితి ఉందని, వాహణాల రద్దీ కూడ ఎక్కువైందని స్పీడ్ బ్రేకర్లు కూడ ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు నెలల్లోగా బస్ షెల్టర్ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. రామాపురం, బావికాడ పల్లె గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఎక్కువైందని కనీసం పైప్‌లైన్ వేసేందుకు కూడ నిధులు లేవని పంచాయతీ కార్యదర్శి ఎమ్మెల్యేకు విన్నవించారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మొట్టమొదట సారిగా పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన రైల్వేకోడూరు శాసనసభ్యులు



అరవ శ్రీధర్‌ను మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి శాలువాతో ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య అధికారి సానే శేఖర్, ఎంపీడీఓ రఘురాం, ఏవో హబీబుల్లాఖాన్, జడ్పీటీసీ గీతాదేవి, వైస్ ఎంపీపీ భోగా రత్నమ్మ, ముద్దపాటి జయశంకర్, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ముస్తాక్, ఎంపీటీసీలు ఆలయం చెంగయ్య, సర్పంచులు మణికంత, సుబ్రమణ్యం, ఆర్ఐ నవీన్ పాల్గొన్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముద్దనూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



ముద్దనూరు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో యర్రగుంట్ల రోడ్డులోని గురువారం నాడు కడప జిల్లా సహకార కేంద్రబ్యాంకు 105 వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా ముద్దనూరులో నూతనంగా బ్యాంకును ప్రారంభించారు. ఇందులో ముఖ్య అతిధిగా జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాంకును ప్రారంభించారు. బ్యాంకులో తొలి అకౌంట్లు చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎంతో ఉపయోగపడే బ్యాంకును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బడుగు, బలహీన వర్గాలు, స్వయం ఉపాధి కొరకు మహిళా సాధికారకత, ఆర్థిక సహాయం, ఉన్నత విద్య, విదేశి విద్య, చిరు వ్యాపారులకు గోల్డ్ లోన్, గ్రామీణ పట్టణ గృహనిర్మాణానికి రుణ సదుపాయం మరియు వాహణ లోన్లు అందించేందుకు అన్ని విధాల ఈ బ్యాంకు సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎవరైనా వాహణ దారులు లోను తీసుకొని ప్రమాదశాత్తు చనిపోతే వారు తీసుకున్న లోను కూడ ఈ బ్యాంకు రుణాన్ని మాఫీ చేస్తుందని తెలిపారు. కావున మండలంలోని రైతులు, ప్రజలు ఈ బ్యాంకు నందు ఖాతా తెరిచి బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజమణి, బిజిఎం వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో రమాకుమారి, ఎంపీడీఓ చంద్రమౌళి, బిజెపి మండల నాయకులు కటిక మధుసూధన్ రెడ్డి, కూటమి నేత అలీషేర్, కొర్రపాడు అపర్ణ, మండలంలోని అధికారులు, అధికార పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పండించిన మొక్కజొన్న, బత్తాయి పంటల పరిశీలన



**ముద్దనూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలం గంగాదేవి పల్లె గ్రామంలో అభ్యుదయ రైతు సంగిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి సాగు చేసిన మొక్కజొన్న పంటను గురువారం నాడు పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్క జొన్న పంటను అద్భుతంగా సాగు చేశారని తెలిపారు. మొక్క జొన్న పంట నాటి 49 రోజులు అవుతుంది అని రైతు వ్యవసాయ అధికారికి తెలిపారు. వ్యవసాయ అధికారి పొలం పరిశీలించిన అనంతరం బత్తాయి పంటలో అంతర పంటగా మొక్క జొన్న సాగు చేశారని, అయితే డ్రిప్ పద్ధతిలో పంట సాగు చేయడం చాలా ఆసక్తిగా ఉందని తెలిపారు. మండలంలోని రైతు సోదరులు బ్రహ్మారెడ్డి మొక్క జొన్న పంటను సందర్శించి సాగులో మెళకువలు, సలహాలు తెలుసుకోవాలని తెలిపారు. పంట బాగా ఏపుగా పెరిగి ఆరోగ్యవంతముగా ఉందని తెలిపారు. అలాగే బత్తాయిలో అవకాడో పండ్ల మొక్కలను సిట్రస్ జాతికి చెందిన వాటిని కూడ రైతు అక్కడక్కడ సాగు చేసి అద్భుత విజయాలు సాధించే దిశగా ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న(కండే) కంకి ఏర్పడే దశలో ఉందని తెలిపారు. ఎటువంటి చీడ పీడలు లేవు అని, పంట చాలా ఆరోగ్యంగా, ఏపుగా పెరిగి ఉందని, మంచి దిగుబడులు సాధించుటకు పొటాష్ ఎరువులు వాడుకోవాలని రైతుకు తెలిపారు. తదుపరి యువ రైతు సంధిరెడ్డి పొలంలో సాగు చేసిన అనప పంటను పరిశీలించారు. పూత దశలో పురుగు రాకుండా తగు జాగ్రత్తలు పాటించి అదిక దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు యస్.సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పి.మూలారెడ్డిలు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ల్యాబ్‌ను ప్రారంభించిన విద్యాశాఖ అధికారి

**యర్రగుంట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాణివనం నందు ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌ను మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్లను ఏర్పాటుచేయడం విద్యాభివృద్ధికి ముఖ్య కారణమని, విద్యార్థులు భవిష్యత్తు కాలంలో ఆంగ్లంపై పట్టు సాధించడానికి, పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి, దేశ విదేశాలలో అనేక కార్యక్రమాలలో పాల్గొనడానికి, ప్రతి విద్యార్థి ప్రతి రోజు ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్లను ఉపయోగించుకోవాలని ఉత్తమమైన ఉపాధ్యాయుల చేత తర్ఫీదు పొంది ఆంగ్ల బాషపై పట్టు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు సుమలత, శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా శైలజ, పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ సలీం, వైస్‌చైర్మెన్ ఏలియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌ను ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి-ఎంపీడీఓ

**చాపాడు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మహిళా సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు తెలిపారు. స్థానిక శ్రీ శక్తి భవణం నందు గురువారం ఏపీఎం వెంకటరమణ అధ్యక్షతన వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజ్‌తో పాటు, స్త్రీ నిధి పథకాలను సద్వినియోగం చేసుకొని పురోభివృద్ధి సాధించాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, లక్షలు 7,21,754 రూపాయలు సమాఖ్యకు ఆదాయం వచ్చినట్లు ఏపీఎం తెలిపారు. అర్హత కలిగిన పొదుపు సంఘాలు బ్యాంకు లింకేజీతో పాటు సీపిఎల్ రుణాలు, వ్యక్తిగత రుణాలకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం చాపాడు మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా మరియమ్మ, కార్యదర్శి రామలక్ష్మి, కోశాధికారి ఇమామ్ బి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సీసీలు, సుబ్బరత్నా, దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించాలంటూ ప్రొద్దుటూరులో భారీ ర్యాలీ

**ప్రొద్దుటూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించాలంటూ మున్సిపల్ కమీషనర్ ఎస్‌జి రఘునాధ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, విధ్యార్థిని, విధ్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవా సంస్థలలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ రోడ్డు మీదుగా రాజీవ్ సర్కిల్, శివాలయం కూడలి వరకు కొనసాగింది. ర్యాలీలో ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముద్దు, ప్లాస్టిక్ వాడకం ప్రాణాలకు ముప్పు అని నినాదాలు చేశారు. అనంతరం శివాలయం కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలపై నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా మున్సిపల్ కమీషనర్ రఘునాధ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజలకు జరిగే నష్టాలపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని పిలుపునిచ్చారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో కేవలం మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిషేధించాలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విధ్యార్థిని, విధ్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 20సంవత్సరాలుగా అన్‌స్కిల్డ్ చేస్తున్న వర్కర్లకు న్యాయం చేయండి

**యర్రగుంట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని డాక్టర్ ఎం.వి. ఆర్.ఆర్ ఆర్.టి.పి.పి నందు వివిధ విభాగాల్లో కాంట్రాక్టర్ కార్మికులలో వివిధ కీలక విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఆర్.టి.పి.పి నిర్మాణ పనులలో కూడ పనిచేసిన అనుభవం, నైపుణ్యం ఉన్న కారణంగా ప్లాంట్లు ఉత్పత్తి లోకి వచ్చాక వీరినే మెయింటెనెన్స్‌లో నియమించడం జరిగింది. ఏపీ జెన్‌ఓ ఏ ఉద్దేశంతో ఈ కార్మికులను నియమించిందో, ఆ మేరకు కష్టపడి పనిచేస్తూ ప్లాంటులను సమర్ధవంతంగా నడపడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. అయితే ఈ కార్మికులకు ఇచ్చిన క్యాటగిరైజేషన్(సెమిస్కిల్డ్ అండ్ స్కిల్డ్)లో తీవ్ర అన్యాయం జరిగింది. కార్మికుల్లో అనేక మంది టెక్నికల్ విధ్యార్హతలు ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ కలిగిన వారు ఉన్నారని గురువారం సీఈకి వినతిపత్రం అందజేశారు. అలాగే టెక్నికల్ విధ్యార్హతలు లేకున్నా పనిలో మంచి నైపుణ్యం వెల్డింగ్, ఫిట్టర్, డ్రైనింగ్ పనులు చేసేవారు ఉన్నారు. కొంతమంది కార్మికులు ప్లాంటు నందు 15 నుండి 25సంవత్సరాలుగా అన్ స్కిల్డ్ వేతనాలతో పనిచేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులు తమకు క్యాటగిరైజేషన్(సెమి స్కిల్డ్ అండ్ స్కిల్ట్, హైలీ స్కిల్డ్) మార్పు చేయాలని అనేక ఉద్యమాలు సైతం చేశారు. ఈ సమస్యలపై అధికారులతో కమిటీ వేసి అర్హులందరికి న్యాయం చేస్తామని యాజమాన్యం హామీ కూడ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారుల కమిటి వేశారు కానీ ఇప్పటివరకు కార్మికులను న్యాయం చేయలేదని, ప్రతి సంధర్భంలోనూ ఈ సమస్యను అధికారుల దృష్టికి తెస్తున్నామన్నారు. కనీసం తమరైనా ఈ సమస్యపై స్పందించాలని కోరారు. కావున కార్మికుల న్యాయమైన సమస్యను పెద్ద మనస్సుతో ఆలోచించి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

## మండల వ్యాప్తంగా నేడు గ్రామ సభలు

**చిట్వేలి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు చిట్వేలి మండల వ్యాప్తంగా 21 పంచాయతీలలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరామిరెడ్డి తెలిపారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రాధాన్యత గల పనులను గుర్తించేందుకై ఈ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వేతనదారులు, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పక హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## రైల్వేకోడూరు వెలుగు కోఆర్డినేటర్ గా మల్లికార్జున రాజు

**రైల్వేకోడూరు,ఆగస్టు 22,ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు వెలుగు కోఆర్డినేటర్‌గా మల్లికార్జున రాజు బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కొంతకాలంగా మల్లికార్జున రాజు రైల్వేకోడూరు లోని వెలుగులో ఏపిఎంగా పనిచేస్తూ అందరికీ సుపరిచితులు అయితే రైల్వేకోడూరు ఏరియా కోఆర్డినేటర్ గా గురువారం బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు మల్లికార్జున రాజు తెలిపారు. ముఖ్యంగా అందరికీ అందుబాటులో ఉండే మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం శ్రమిస్తానని మల్లికార్జున రాజు పేర్కొన్నారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

**రామాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మండలంలోని సుద్దమల్ల గ్రామం ఓబుల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన బొమ్మిశెట్టి కిరణ్‌కుమార్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాదులోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్త బొమ్మిశెట్టి కిరణ్‌కుమార్‌ను ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి టీడీపీ నాయకులు తీసుకెళ్లగా గురువారం హైదరాబాదులోని కేర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కిరణ్ ప్రసఉత్త ఆరోగ్య పరిస్థితిని డాక్టరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఖర్చులకు రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. కిరణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధైర్యపడొద్దని రాష్ట్ర రవాణా క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి, యువత నేత విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేయండి

**రైల్వేకోడూరు,ఆగస్టు 22,ప్రభాతవార్త:**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొట్టమొదటిసారిగా మంత్రి హోదాలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి వస్తున్న సందర్బంలో నియోజకవర్గ ప్రజలు గ్రామసభను విజయవంతం చేయాలని టిడిపి ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు తెలిపారు.గురువారం సాయంత్రం మైసూరు వారి పల్లె లో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్బంగా సభాస్థలిని ఏర్పాటులను పరిశీలించారు.ఈ సందర్బంగా పవన్ కళ్యాణ్ రాక సందర్బంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర,మణి, పిసిఎస్ బ్రదర్స్, సర్పంచ్ సంయుక్త కొండేటి వెంకటరమణ, కొక్కంటి మహేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ రాజు, పందేటి వెంకటరామరాజు తో పాటు ఎంపీడీవో జాషువా, ఈవోపీఆర్డి నాగార్జున, ఏపీఓ ఉమామహేశ్వరరావు తో పాటు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా లాడ్జిలో వ్యక్తి మృతి

**బ్రహ్మంగారి మఠం, ఆగస్టు22,ప్రభాతవవార్త :**



మండల కేంద్రంలోని విరాట్ లాడ్జిలో అనుమానాస్పాదంగా వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ జె.చంద్రాశేఖర్ తెలిపారు. వివరాల్లోకెళితే బుధవారం రాత్రి మైదుకూరు మండలంలోని భూమనపల్లె గ్రామ సమీపంలోని కొత్తపల్లెకు చెందిన సుధాకర్ రెడ్డి (56) అనే వ్యక్తి బ్రహ్మంగారి మఠం లోని విరాట్ లాడ్జి నందు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలియడంతో హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకున్న స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ పోలీసు సిబ్బంది మృత దేహానికి పంచనామా నిర్వహించి మృతుని బంధువులకు సమాచారాన్ని అందించారు. అనంతరం గురువారం పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు మృతదేహాన్ని అప్పజెప్పారు. మృతికి సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉందన్నరు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

**రామాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే బ్యాంకులకు మంచి గుర్తింపు లభిస్తుందని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో గురువారం నూతనంగా యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే బ్యాంకుల ముఖ్య ఉద్దేశమన్నారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ లక్ష్మీ తులసి మాట్లాడుతూ ప్రతి ఖాతాదారునికి నమ్మకమైన సేవలు అందించే ముఖ్య ఉద్దేశమే బ్యాంకుల లక్ష్యమన్నారు. డ్వాక్రా సంఘాలకు గరిష్టంగా సీనియారిటీ ఉన్న గ్రూపులకు రూ.20లక్షలు రుణాలు ఇవ్వగలమని చెప్పారు. రామాపురంలో ప్రారంభించిన బ్యాంకులో వ్యక్తిగత రుణాలు, వ్యక్తిగత రుణాలు, వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు వంటివి అందిస్తామన్నారు. ఇప్పుడున్న బ్యాంకులలో వడ్డీ రేట్లు డిపాజిట్లపై ఎక్కువగా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారి కరీముల్లా, రామాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ లోకనాథ్, అధికారులు ఆదిత్య దామోదర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, ప్రదీప్, బ్యాంక్ సిబ్బంది, ఏపీఎం దేవసేన వెలుగు సీసీలు నాగభూషణ్‌రెడ్డి, ఆదినారాయణ, ప్రసాద్, నరసింహులు, నాగరాజు, వెలుగు ఆనిమేటర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 28న జాబ్ మేళా..

**కడప కార్పొరేషన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ) ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ పాల్గొంటుందని జేకేసీ కోఆర్డినేటర్ సిహెచ్ రాము పేర్కొన్నారు. బీఎస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణులైన 27 సంవత్సరాల వయసు కలిగిన పురుషులు ప్రొడక్ట్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ కెమిస్ట్రీకి అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఆధార్, బయోడేటా, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, జిరాక్స్ సెట్‌తో హాజరుకావాలని చెప్పారు. మరిన్ని వివరాలకు జేకేసీ మెంటార్స్ సీవవీ రవీంద్రారెడ్డి 9390052901, పార్థసారధి 9347256400 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## నేడు ఉపాధి హామీ గ్రామసభలు

**తంబళ్లపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీపథకంలో భాగంగా భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధి పనులపై ఒక్క రోజు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్పలు తెలిపారు. రెండు పంచాయతీలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో స్థానికంగా గల ప్రజా ప్రతినిదులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధి హామీ సిబ్బంది సహకారంతో జరిగే గ్రామ సభలలో ప్రజలు తాము కోరుకునే ఉపాధి పనులను అధికారులు గుర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ గ్రామ సభలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్ప, ఏవో ఆనంద్‌కుమార్, ఏపీఎం గంగాధర్, ఈసీ రామన్న, ఏఈలు అశోక్, హరినాథ్, ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడులకు టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, వెంకట రమణ, నాగార్జున, శేఖరమ్మ, చైత్ర, సహాయకులు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ గ్రామ సభలపై గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దండోరా వేయించినట్లు తెలిపారు. కానీ ప్రజలు ఉపాధి హామీ గ్రామసభలకు తరలివచ్చి రాబోయే రోజుల్లో పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు, ఉపాధి పనులు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు.




రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
| --- | --- |
| సుండుపల్లె, వాయల్పాడు, కలకడ, మొలకలచెరువు | ఒంటిమిట్ట, కమలాపురం, చెన్నూరు, యర్రగుంట్ల, అట్లూరు, సిద్ధవటం, బద్వేలు రూరల్, కలసపాడు |

మీ పూర్తి బయోడేటాతో 24వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086